

ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రతలు | గరిష్టం : 33.0 | కనిష్టం : 24.0

ANDHRAJYOTHY

5



నారాయణపేట

జిల్లా వార్తలు

గురువారం 6 జూన్ 2024



రిషి విద్యాసంస్థలు, మహబూబ్‌నగర్

మెడికల్ కాలేజిలలో సీట్లు సాధించిన విద్యార్థులు **650**

రిషి మెడికల్ & ఐఐటి అకాడమి

బాయమ్మతోట, మహబూబ్‌నగర్. ఫోన్ : **9505270834, 9640958078, 9121721963**

NEET-2024 ఫలితాలలో తెలంగాణ రాష్ట్రస్థాయిలో ఒకే క్యాంపస్ నుండి **165+** మెడికల్ సీట్లను సాధించి తల్లిదండ్రులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం.. డాక్టర్ కావాలన్న విద్యార్థుల కలలను నిజం చేశాం..



K. ANANYA
HT NO. 240410206433
627



E.MOUNIKA
HT NO. 240410529040
621



MD. SAFWAN SAAD
HT NO. 240410375242
610




A.SANTHOSH KUMAR
HT NO. 240410467242
600



డాక్టర్ అవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రతి ఒక్క విద్యార్థి
కలను సాకారం చేస్తుంది రిషి... ఉత్తమ ర్యాంకులతో తల్లిదండ్రుల ఖుషి

599 PURENDHAR M	593 MD UMAR	588 SREEJA CHINNI	581 VISHAL NAIK N	576 SANIA BEGUM (GAFFAR)	572 SAI KEERTHANA M	566 HARINATH REDDY T	565 HARSHITHA REDDY P	563 ZOHA FAZAL KHAN	562 KARUNA SRI G	562 ARNAV VASISTA K
561 MD FAISAL MERAJ	557 OORJA DAVEY	556 VAISHNAVI A	552 SINDHU PRIYADARSHINI T	552 KANCHI GUPTA	550 DANIYA NAZISH	548 SREEJA K	547 SYEDA TAHURA NAAZ	545 HIMABINDHU T	544 UMAIMA SHOUKAT	543 AMATH UR RAHMAN FOUZAN
542 KAUSER NAAJ	541 GANESH T	541 NIKITH R	539 KRANTHI KIRAN REDDY B	537 BRUHATHI G	536 KRISHNA KANTH K	535 SAI PRIYA B	533 MD SOHAIL	533 SHIWANI M	532 PARIPURNA S	531 MANJUNATH GOUD G
529 JEEVAN SANDESH M	529 SREEJA P	529 NAMRATHA T	529 YASHASHWI P	526 HARIKA M	526 SRAVYA SREE M	525 SUMEDHAA CHANDRAA G	524 SAI SREESHMA G	524 VINUTHNA G	521 SNEHALATHA D	519 PRASHANTHI
518 VINOOTHNA K	517 YUKTHA S	517 DINESH K	516 GAYATHRI K	515 AYESHA MEHWISH	508 SHRAVAN SANDESH M	503 HEMANTH KUMAR P	503 AKHILA L	502 NIKITHA REDDY B	502 PREMALATHA A	500 SHRAVANI P
496 RAHUL SAI M	494 VIKAS K	494 MEGHANA R	493 SRAVANTHI B	493 ZUFISHAN NAAZ	493 JYOTHIKA K	489 SIRI D	489 MANASWINI K	489 LAKSHMI CHARANYA U	488 DHARMA RAJ G	488 YASHASWINI P
488 KEERTHI N	487 SHAIK DILISHA MADIN	487 TABIBA NAAZ	486 HUMAIMA TASKEEN	486 AKHILA G	485 RUSHI TEJA GOUD N	485 ANITHA B	483 SOBIA ZAREEN	483 SHETTY SIRI G	482 AYESHA SUMAIYA	479 KRISHNA K
476 TEJASWINI G (ASHAPPA)	475 SABA SULTHANA	475 KAUSHIK A	471 ANKITHA REDDY B	468 VARSHINI P	468 LEMMU TEJA S	468 MOHAMMED MUJAHEED	467 NAVEEN D	467 PAVITHRA REDDY K	467 HAZEERA BANU	467 SAMRA MAHREEN
466 ANIL KUMAR YADAV B	465 MANJULA S	464 HARSHITHA Y	462 AKSHITHA B	461 PREETHI K	459 NAVEEN K	459 PRATHYSHA A	459 POOJITHA B	456 SRAVYA V	456 SRAVAN KUMAR P	455 AMRUTA DEWARE
454 PALLAVI P	454 AHMEDI BEGUM	454 SINDHU K	453 SAI VEEKSHITHA G	453 MEGHANA N	453 SHIVA SHANKAR D	452 SRUJANA D	451 AKHILA K	450 RAHINI K	447 CHARITHA H 240410863820; 445 RANI G 240411748115; 444 SUMAIYA ARSHEEN 240410179410	444 POOJA M 240410381452; 443 KHANSA FATHIMA 240410173032

443 SRAVANTHI G	442 ABHINAYA B	442 SATHVIKA J	442 SREEVANI K	441 SAI SUCHARITHA K	440 SRUTHI M	439 AAKIFA ANAM FATHIMA	439 SHAILU SREE A	436 SHEETAL JOSHI YADAV P	436 SRAVANTHI G
436 DHANUSRI D	435 SAMEER	435 SUBRAMANYAM G	434 SRAVANI M	434 SRUTHI B	432 BHAGYALAKSHMI D	431 SWATHI U	431 MEGHA K	430 HARSHINI CH	430 MOUNIKA A
427 VISHNU VARDHAN K	426 SREEJA P	426 SOWMYA SREE S	426 SRIVARSHA B	425 DIVYA SRI N	425 UDEEP KUMAR G	425 SIDDIQA NOUSHEEN	425 AKHILA R	424 MUNAZZA TAUHEED	423 GOUTHAM CHARY S
423 ASHA DEVI K	422 SWATHI V	422 SANIYA BEGUM	422 ZEBA ZAREEN	421 AQSA SIRAJ	421 FARIHA SAREEN	421 RUMAISA MAHEK	420 SRUJANA P	420 NAGAVENI K	420 SPANDANA B
419 ARSHIYA	418 AISHWARYA S	418 SRILAXMI K	417 TEJASWINI A	417 DINESH NAIDU B	417 HARSHITHA M	416 HASINI J	416 GAYATHRI D		



నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ 3rd బ్యాచ్ ప్రారంభం
10-6-2024

ఐఐటి లాంగ్‌టర్మ్ కోచింగ్ ప్రారంభం
20-6-2024

మెడికల్ ప్రోగ్రామ్ ప్రత్యేకతలు

- నీట్ ర్యాంక్ ధ్యేయంగా నీట్ సూపర్ R-40 ప్రోగ్రామ్
- టాప్ ర్యాంకులు సాధింపజేసిన నిష్ణాతులైన ఫ్యాకల్టీచే శిక్షణ
- డాక్టర్ లక్ష్యాన్ని చేధించేలా రూపొందించిన అకాడమిక్ క్యాలెండర్
- కఠినమైన ఫిజిక్స్ కోసం స్పెషల్ ఫోకస్
- ఇంటర్‌తో పాటే సమాంతరంగా నీట్ శిక్షణ
- క్లాసులో బోధించే అధ్యాపకుల పర్యవేక్షణలో స్టడీఅవర్స్

ABOVE 600 MARKS **04**
ABOVE 500 MARKS **59**
ABOVE 450 MARKS **112**

అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన కారు

▸▸ తల్లి మృతి, కూతురికి గాయాలు

వంగూరు, జూన్ 5 : అదుపు తప్పిన కారు చెట్టును ఢీకొన్న ప్రమాదంలో తల్లి మృతి చెందగా, కూతురికి గాయాలైన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గేటు సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన ఐదు మంది కారులో శ్రీశైలం వెళ్లి తిరిగి వస్తుండగా కొండారెడ్డిపల్లి గేటు సమీపంలోని ఆరే మైసమ్మ ఆలయం వద్ద వాహనం అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న పద్మ(50) అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె కూతురు సంఘవి తీవ్రంగా గాయపడింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది అంబులెన్స్‌లో ఘటనా స్థలానికి చేరుకొని వారిని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘవి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వెల్దండలోని ఎన్నం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

కారు బోల్తా.. తప్పిన పెను ప్రమాదం

తాడూరు : కారులో వెళ్తూ ప్రమాదవశాత్తు బోల్తా పడిన ఘటన నుంచి ఇద్దరు వ్యక్తులు సురక్షితంగా బయటపడిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండల పరిధిలోని ఐతోల్ గ్రామ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడూరు మండలం నాగదేవ్‌పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు జడ్చర్ల నుంచి నాగర్‌కర్నూల్ వైపు వస్తున్న క్రమంలో ఐతోల్ గ్రామ సమీపంలో కల్వర్టు వద్ద ప్రమాదవశాత్తు కారు రోడ్డు కిందకి దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాదంలో కారులో ఇద్దరు యువకులు ఉన్నారు. ఈ ఘటన నుంచి వారు సురక్షితంగా బయటపడడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. జరిగిన ఘటనపై ఎలాంటి కేసు నమోదు కాలేదు.

హత్యాయత్నాన్ని ఛేదించిన పోలీసులు

▸▸ ఇద్దరు నిందితుల అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

పెబ్బేరు, జూన్ 5 : ఈనెల రెండో తేదీన వనపర్తి జిల్లా పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట మాంటిస్సోరి పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్‌గౌడ్‌పై జరిగిన హత్యాయత్నం కేసును పోలీసులు ఛేదించారు. బుధవారం సాయంత్రం ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కిష్టారెడ్డిపేట సమీపంలోని మాంటిస్సోరి పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న కంచిరావుపల్లి గ్రామానికి చెందిన పాలెం మహేష్ అనే ఉపాధ్యాయుడిని కరస్పాండెంట్ రాజేందర్‌గౌడ్ ఉద్యోగం నుంచి తొలగించారు. విషయాన్ని మనసులో పెట్టుకున్న మహేష్ కరస్పాండెంట్ భార్య ప్రత్యూష సహాయంతో ఈనెల రెండో తేదీన అర్ధరాత్రి పాఠశాల ఆవరణ వెనుక భాగం నుంచి గోడ దూకి వచ్చి రాజేందర్‌గౌడ్ నిద్రిస్తున్న గదిలోకి వెళ్లాడు. కత్తితో రాజేందర్‌గౌడ్ మెడపై విచక్షణారహితంగా దాడి చేశాడు. రక్తస్రావం కావడంతో చనిపోయాడని భావించి మహేష్ అక్కడి నుంచి పారిపోయాడు. గుర్తు తెలియని వ్యక్తులు తన భర్తను కత్తులతో దాడి చేసి పారిపోయారని అక్కడే ఉన్న మేస్త్రీలకు అతని భార్య చెప్పగా కుటుంబ సభ్యులు వచ్చి స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం ఆమె తెలియనట్టుగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే బాధితుడి భార్య ప్రత్యూషతో నిందితుడు పాలెం మహేష్ చనువుగా ఉండడం చూసి రాజేందర్‌గౌడ్ జీర్ణించుకోలేక అతన్ని పనిలో నుంచి తొలగించడంతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు పాలెం మహేష్, బాధితుడి భార్య ప్రత్యూష ఇద్దరు కలిసి పథకం ప్రకారం హత్య చేయాలని నిర్ణయించుకొని పాఠశాలలోని కుక్కలను గదిలో బంధించి ఆయన నిద్రిస్తున్న గది తలుపులు కూడా తెరిచి ఉంచే విధంగా భార్య సహకరించడంతో నిందితుడు పాలెం మహేష్ కత్తితో దాడికి పాల్పడినట్లు పోలీసులు వివరించారు. బుధవారం తెల్లవారుజామున మహేష్‌ను కంచిరావుపల్లిలో అదుపులోకి తీసుకొని విచారించి, బాధితుడి భార్య ప్రత్యూషను కూడా అదుపులోకి తీసుకున్నామన్నారు. వారినుంచి సెల్‌ఫోన్లు, పల్సర్‌బైక్, కత్తులు, బట్టలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఏ1 పాలెం మహేష్, ఏ2 ప్రత్యూషలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. కొత్తకోట సీఐ రాంబాబు ఆధ్వర్యంలో కేసును త్వరగా ఛేదించడంతో ఎస్పీ వారిని అభినందించినట్లు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

మిడ్జిల్, జూన్ 5 : మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలోని బోయిన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీధర్ (27) విద్యుదాఘాతంతో బుధవారం సాయంత్రం మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. శ్రీధర్‌కు ఒక ఎకరం వ్యవసాయ భూమి ఉన్నది, దానికి తోడు మరో ఎకరం భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ మోటారు నడువకపోవడంతో పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజ్ వైరు పోవడంతో పైకి ఎక్కి సరిచేసి కిందకు దిగుతున్న సమయంలో విద్యుత్ సరఫరా అయ్యింది. దీంతో విద్యుదాఘాతంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ జ్ఞానసుందర్, ఎస్సై ఆనంద్ ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి, ప్రమాదం వివరాలను అక్కడే ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు శ్రీధర్‌కు భార్య సంతోష, ఇద్దరు కుమారులున్నారు.



కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఆధిక్యం

కొల్లాపూర్ నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ హవా కొనసాగింది. ఇక్కడ బీఆర్ఎస్ రెండో స్థానంలో నిలువగా.. కాంగ్రెస్ గత ఎన్నికల కంటే ఓటు బ్యాంకును పెంచుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో 48.70 శాతం ఓట్లు రాగా.. తాజాగా 49.62 శాతం వచ్చాయి. ఇక్కడ బీజేపీకి తొమ్మిది శాతానికిపైగా ఓట్లు పెరిగినప్పటికీ మూడో స్థానంలో నిలిచింది. బీఆర్ఎస్ ఓట్లు 33.13 శాతం నుంచి 24.15 శాతానికి పడిపోయింది. అయినా ఓట్ల పరంగా రెండో స్థానంలో నిలిచింది. వనపర్తి నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 50.25 శాతం ఓట్లు రాగా.. ఈ ఎన్నికల్లో కేవలం 36.81 శాతమే వచ్చాయి. ఓట్ల పరంగా చూస్తే 4,227 లీడ్ వచ్చింది. ఇక్కడ బీజేపీ ఓట్ల శాతం అమాంతంగా పెరిగింది. 4.31 శాతం అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైతే.. ఇప్పుడు 34.50 శాతం వచ్చింది.



మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో మంగళవారం పార్లమెంట్ ఎన్నికల ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది

- పాలమూరులో అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే కాంగ్రెస్‌కు పెరిగిన ఓట్ల శాతం
- 18.2 శాతం ఓట్లను కోల్పోయిన బీఆర్ఎస్.. డిపాజిట్ గల్లంతు
- బీజేపీకే ఓటు వేసిన ఉద్యోగులు.. అసెంబ్లీ ఎన్నికల్లో వారంతా కాంగ్రెస్ వైపు..
- పార్లమెంట్ ఎన్నికల్లో 34.76 శాతానికి పెరిగిన బీజేపీ ఓట్లు
- కాంగ్రెస్ ఆశలపై నీళ్లు చల్లిన నారాయణపేట, మక్తల్
- కొడంగల్‌లో కూడా అసెంబ్లీ ఎన్నికల కంటే 5.91 శాతం తగ్గిన ఓటింగ్

కమలం హుషారు
బీఆర్ఎస్ బేజారు

మహబూబ్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సార్వత్రిక సమరం ముగిసింది. హోరాహోరీగా సాగిన పోరులో మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి డీకే అరుణ 4,500 మెజారిటీతో విజయం సాధించారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన చల్లా వంశీచంద్‌రెడ్డి స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి పోటీ ఇస్తాడనుకుంటే.. ఆయన డిపాజిట్ గల్లంతయ్యింది. నియోజకవర్గంలో ప్రధాని మోదీ హవా, అభ్యర్థి డీకే అరుణకు ఉన్న అనుబంధం వల్లనే గట్టెక్కినట్లు ఫలితాలను చూస్తే స్పష్టమవుతోంది. అరుణ పుట్టిన నియోజకవర్గమైన నారాయణపేట, ఎక్కువ అనుబంధం ఉన్న మక్తల్‌లోనే బీజేపీకి ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఇదే కాంగ్రెస్ ఆశలపై నీళ్లు చల్లినట్లయ్యింది. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకర్గంలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వచ్చినప్పటికీ.. అది అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే తక్కువగా వచ్చిందని చెప్పొచ్చు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ దాదాపు 18.2 శాతం ఓట్లను కోల్పోగా.. కాంగ్రెస్ 4.36 శాతం ఓట్లను పెంచుకుంది. అయినా ఓట్ల పరంగా 4,500 తక్కువగా సాధించడంతో స్వల్ప తేడాతో ఓటమి చెందింది. బీజేపీ గత అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 6.82 శాతం ఓట్లను సాధించగా.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఏకంగా 34.76 శాతం పెరిగి.. ఓవరాల్‌గా 41.58 శాతం ఓట్లను సాధించింది. బీఆర్ఎస్ నుంచి క్రాస్ ఓటింగ్ ఇరుపార్టీలకు జరిగినట్లు స్పష్టమవుతుండగా, అత్యధికంగా బీజేపీకి జరిగింది. కొన్ని నియోజకవర్గాల్లో బహాటంగానే బీఆర్ఎస్ నాయకులు బీజేపీ సహకరించినట్లు విమర్శలు కూడా ఉన్నాయి. గత ఎన్నికల్లో రెండో స్థానానికి పరిమితమైన బీజేపీ.. ఈసారి మొదటి స్థానానికి రాగా.. మొదటి స్థానంలో ఉన్న బీఆర్ఎస్ మూడో స్థానానికి, మూడో స్థానంలో ఉన్న కాంగ్రెస్ రెండో స్థానానికి వచ్చింది. కాంగ్రెస్ 0.30 ఓట్ల శాతం తేడాతో బీజేపీ చేతిలో ఓటమి చెందింది. నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల్లో మరింత కష్టపడితే కాంగ్రెస్ గెలుపునకు అవకాశాలు ఉండేవనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మూడింటిలో కాంగ్రెస్ పైచేయి..

కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి అనుకూలంగా ఉంటాయనుకుంటున్న నియోజకవర్గాల్లో మెజారిటీ వచ్చింది. అయితే అనుకున్న స్థాయిలో మెజారిటీలు రాలేదు. కొడంగల్‌లో కనీసం 25 వేల పైచిలుకు మెజారిటీ వస్తుందని ఆశించగా.. 21 వేల పైచిలుకు మాత్రమే వచ్చింది. షాద్‌నగర్‌లో 10 వేలపైన మెజారిటీ వస్తుందనుకుంటే అక్కడ ఎనిమిది వేల మెజారిటీ వచ్చింది. జడ్చర్లలో కూడా అనుకున్న స్థాయిలో మెజారిటీ రాలేదు. కొడంగల్‌లో అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే కాంగ్రెస్‌కు 5.91 శాతం ఓట్లు తగ్గాయి. దాంతో పాటు బీఆర్ఎస్ ఓట్లు 29.09 శాతం బీజేపీకి మళ్లాయి. దాంతో అక్కడ అసెంబ్లీ ఎన్నికల్లో 2.40 శాతం ఓట్లు సాధించిన బీజేపీ.. పార్లమెంట్‌కు వచ్చేసరికి 36.41 శాతం ఓట్లను సాధించింది. జడ్చర్ల నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 50.03 శాతం ఓట్లు రాగా.. పార్లమెంట్‌కు వచ్చేసరికి 41.18 శాతానికి పడిపోయాయి. ఓట్ల పరంగా చూస్తే మాత్రం కాంగ్రెస్‌కు 4,879 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఇక్కడ బీజేపీ ఓటు బ్యాంకు 4.05 శాతం నుంచి ఏకంగా 38.37 శాతానికి పెరిగింది. బీఆర్ఎస్ ఓటు బ్యాంకు 41.80 శాతం నుంచి 15.84 శాతానికి పడిపోయింది. షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల కంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకు పెరిగింది. ఆ ఎన్నికల్లో 39.71 శాతం రాగా.. పార్లమెంట్‌కు వచ్చేసరికి 41.22 శాతానికి పెరిగింది. బీఆర్ఎస్ ఓటు బ్యాంకు మాత్రం గణనీయంగా తగ్గిపోయింది. 36.15 శాతం నుంచి 17.15 శాతానికి పడిపోయింది. బీఆర్ఎస్ ఓటు బ్యాంకు మొత్తం బీజేపీకి క్రాస్ అయ్యింది. బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో 4.17 శాతం ఓట్లు వస్తే.. పార్లమెంట్‌కు వచ్చేసరికి 36.89 శాతం ఓట్లు వచ్చాయి. మొత్తంగా ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు 8,004 ఓట్ల మెజారిటీ వచ్చింది.

ఈ నాలుగు నియోజకవర్గాల్లో..

మొదటి నుంచి పార్టీ శ్రేణులు ఆశించినట్లుగానే.. బీజేపీ అభ్యర్థి డీకే అరుణకు నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల్లో ఎక్కువ మెజారిటీ వచ్చింది. అక్కడ ఏమాత్రం తేడా కొట్టినా.. గెలుపు కష్టతరంగా మారేది. నారాయణపేట నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో 46.31 శాతం ఓట్లు రాగా.. పార్లమెంట్‌కు వచ్చేసరికి 35 శాతం మాత్రమే వచ్చాయి. దాదాపు 11.31 శాతం ఓట్లు తగ్గాయి. మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓట్లు 0.09 శాతం పెరిగినప్పటికీ.. బీఆర్ఎస్ ఓట్ శాతం ఏకంగా 30.55 నుంచి 9.92 శాతానికి పడిపోయింది. అంటే మొత్తం బీఆర్ఎస్ ఓట్లలో 0.09 శాతం కాంగ్రెస్‌కు క్రాస్ కాగా.. మిగిలిన మొత్తం బీజేపీకి క్రాస్ అయినట్లు స్పష్టమవుతోంది. ఆ తర్వాత మహబూబ్‌నగర్ కూడా బీజేపీకి మెజారిటీ ఇచ్చిందని చెప్పవచ్చు. ఇక్కడ ముస్లిం మైనారిటీలు గంపగుత్తగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినప్పటికీ.. బీఆర్ఎస్ ఓట్లన్నీ బీజేపీకి మళ్లడం.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సహకరించిన కొన్ని సామాజిక వర్గాలు ఈసారి బీజేపీకి సహకరించడంతో దాదాపు 5.40 శాతం ఓట్లు ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు తగ్గాయి. ఇక దేవరకద్ర నియోజకవర్గానికి సంబంధించి.. కూడా 45.01 శాతం నుంచి కాంగ్రెస్ ఓట్లు 39.6 శాతానికి పడిపోయాయి. ఆ ఓట్లన్నీ బీజేపీకి క్రాస్ అయ్యాయి. అలాగే ఈ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో 44.60 శాతం ఓట్లు సాధించిన బీఆర్ఎస్.. ఈ ఎన్నికల్లో 15.64 శాతానికి పడిపోయింది. ఈ నాలుగు నియోజకవర్గాల్లో బీజేపీకి మెజారిటీ వచ్చింది. అత్యధికంగా నారాయణపేట, మక్తల్, మహబూబ్‌నగర్‌లోనే మెజారిటీ వచ్చింది.



కాంగ్రెస్‌కు వన్‌సైడ్

- నాగర్‌కర్నూల్‌లో త్రిముఖ పోరులో భారీ మెజారిటీతో హస్తం గెలుపు
- అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే 0.79 శాతం పెరిగిన ఓట్లు
- బీజేపీకి ఏకంగా 24.33 శాతం పెరుగుదల



నాగర్‌కర్నూల్ కౌంటింగ్ కేంద్రంలో మంగళవారం ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది

మహబూబ్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నాగర్‌కర్నూల్ లోక్‌సభ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు నియోజవకర్గాలకుగాను ఐదింటిలో విజయం సాధించి జోష్ మీద ఉన్న కాంగ్రెస్ పార్టీ.. పార్లమెంట్ ఎన్నికల్లోనూ భారీ మెజారిటీతో విజయం సాధించింది. ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లు ఎప్పటి నుంచో కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్నాయి. 2014లో రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలవడం ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు. అయితే 2018 అసెంబ్లీ, 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ పార్టీ చతికిలపడింది. ఒక్క కొల్లాపూర్ నుంచి అభ్యర్థి గెలిచినా.. ఆ తర్వాత అతనూ బీఆర్ఎస్‌లోకి జంప్ కావడంతో బీఆర్ఎస్ క్లీన్‌స్వీప్ చేసినట్లయ్యింది. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో మళ్లీ పార్టీ పుంజుకుంది. నాగర్‌కర్నూల్ లోక్‌సభ పరిధిలో ఈసారి త్రిముఖ పోరు నెలకొంది. అన్ని పార్టీల అభ్యర్థులు నువ్వా? నేనా? అన్నట్లు ఎన్నికల్లో ప్రచారం చేశారు. కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు డాక్టర్ మల్లు రవి, బీజేపీ నుంచి కల్వకుర్తి జడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్, బీఆర్ఎస్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ మెదక్, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాలపై ఎక్కువగా దృష్టి సారించింది. దాంతో ఇక్కడ త్రిముఖ పోరు నెలకొంది. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే 0.79 శాతం కాంగ్రెస్‌కు ఓట్లు పెరిగాయి. బీజేపీకి మాత్రం ఏకంగా 24.33 శాతం పెరిగాయి. బీఆర్ఎస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో 31.11 శాతం ఓట్లు రాగా.. పార్లమెంట్ ఎన్నికల్లో 4.68 శాతం తగ్గి.. 26.17 శాతానికి పడిపోయింది. ఓవరాల్‌గా 94,361 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి విజయం సాధించారు.

గద్వాలలో బీజేపీకి పెరిగిన ఓట్ల శాతం

ఇక నియోజకవర్గాల వారీగా చూసుకుంటే.. గద్వాలలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు.. 40.52 శాతం ఓట్లు రాగా.. పార్లమెంట్‌కు వచ్చేసరికి 9.72 శాతం తగ్గి.. 30.80 శాతం ఓట్లు వచ్చాయి. ఇక్కడ బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో 3.52 శాతం ఓట్లు రాగా.. పార్లమెంట్‌లో ఏకంగా 41.01 శాతానికి పెరిగాయి. బీఆర్ఎస్‌కు 20.27 శాతం ఓట్లు తగ్గాయి. అలంపూర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 37.34 శాతం ఓట్లు రాగా.. ఈ ఎన్నికల్లో 33.72 శాతం వచ్చాయి. ఓట్ల పరంగా 4,737 లీడ్ వచ్చింది. కల్వకుర్తి నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 37.41 శాతం ఓట్లు రాగా.. పార్లమెంట్ ఎన్నికల్లో 35.95 శాతం ఓట్లు వచ్చాయి. బీజేపీకి 34.75 శాతం ఓట్లు రాగా.. ఇప్పుడు 28.87 శాతం ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో 21.13 శాతం ఓట్లు రాగా.. పార్లమెంట్ ఎన్నికల్లో పెరిగాయి.. ఇక్కడ తాజాగా 29.98 శాతం ఓట్లు బీఆర్ఎస్ సాధించింది. అభ్యర్థి భరత్ ప్రసాద్ సొంత నియోజకవర్గమైన అచ్చంపేటలో లీడ్ వస్తుందని బీజేపీ భావించినప్పటికీ.. అక్కడ కూడా మూడో స్థానానికి పరిమితమైంది. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో 58.96 శాతం ఓట్లు రాగా.. ఇప్పుడు 48.27 శాతం ఓట్లు వచ్చాయి. బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో 2.18 శాతం ఓట్లు రాగా.. తాజాగా 20.97 శాతం ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ రెండో స్థానంలో నిలవగా.. 24.80 శాతం ఓట్లు వచ్చాయి. ఇక నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో 47.21 శాతం ఓట్లు రాగా.. తాజాగా 33.72 శాతం ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో 44.37 శాతం ఓట్లు రాగా.. తాజాగా 29.16 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి.

ఆరింటిలో కాంగ్రెస్‌దే హవా..

లోక్‌సభ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. ఆరింటిలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. ఒక్క గద్వాలలో మాత్రమే బీజేపీకి లీడ్ వచ్చింది. ఈ నియోజకవర్గంలో మహబూబ్‌నగర్ ఎంపీగా గెలిచిన డీకే అరుణ ఇంతకుముందు ఎమ్మెల్యేగా ఉండటం, గత ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ రంజిత్‌కుమార్ బీజేపీకి మద్దతు తెలుపడంతో లీడ్ వచ్చిందని చెప్పొచ్చు. అలంపూర్, వనపర్తి, కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు లీడ్ వచ్చింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓట్లు గణనీయంగానే వచ్చినప్పటికీ.. కొంత మేర బీజేపీకి చీలిపోవడంతో.. ఓటుబ్యాంకు దాదాపు 4.68 శాతం తగ్గింది. కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ రెండో స్థానంలో నిలిచింది.



సమావేశంలో మాట్లాడుతున్న వంశీచంద్‌రెడ్డి

బీజేపీ, బీఆర్ఎస్ అక్రమ బంధం వల్లే..
ఈ ఫలితం

- సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి

మహబూబ్‌నగర్, జూన్ 5: మహబూబ్‌నగర్‌లో నైతికంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని, పాలమూరు ప్రజలు కాంగ్రెస్‌నే గెలిపించాలని అనుకున్నా.. బీజేపీ, బీఆర్ఎస్ అక్రమ బంధం వల్ల టెక్నికల్‌గా బీజేపీ గెలిచిందని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లావంశీచంద్‌రెడ్డి అన్నారు. ఇది తాను చెబుతున్న మాటకాదని, రాజకీయ నిపుణులు, నిష్ణాతులకేకాకుండా రాజకీయాల గురించి ఏమాత్రం అవగాహన ఉన్న వారికైనా ఈ విషయం అర్థమవుతుందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వాకిటిశ్రీహరి, చిట్టెం పర్ణిక, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌తో కలిసి వంశీచంద్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. లోక్‌సభ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సేవ చేస్తానని చెప్పారు. ఎన్నికల్లో నేను గెలిస్తే పార్లమెంట్ పరిధిలో ఏమేం పనులు చేస్తామో ఒక మెనిఫెస్టోను విడుదల చేశామని, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో అమలు చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో తనకు సహకరించిన మీడియాకు, పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, తనకోసం పనిచేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, ఆనంద్‌కుమార్‌గౌడ్, శివకుమార్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, ఎన్‌పీ వెంకటేశ్, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, బెనహర్ పాల్గొన్నారు.

భావోద్వేగానికి లోనైన వంశీచంద్‌రెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సమయంలో వంశీచంద్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. అందరూ ఎంతో కష్టపడ్డారని, ప్రజలంతా కాంగ్రెస్‌కు అండగా నిలబడ్డారని చెబుతూ తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు. కళ్లు చెమ్మగిల్లాయి. అంతలోనే తమాయించుకున్నారు. ఆ సమయంలో నాయకులందరిలో ఆవేదన కనిపించింది.

నకిలీ విత్తనాలపై..
ఉక్కుపాదం

- విత్తన దుకాణాలపై ప్రత్యేక నిఘా
- పోలీస్, వ్యవసాయ శాఖ అధికారుల తనిఖీలు
- నకిలీ వంగడాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవంటున్న అధికారులు



ఆత్మకూరు మండల కేంద్రంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో విత్తనాలు, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్(ఫైల్)

వనపర్తి అర్బన్, జూన్ 5: నకిలీ విత్తనాలు విక్రయించకుండా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. వ్యవసాయ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తూ నిఘా పెడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్న ఏటా ఎక్కడో ఒక చోట నకిలీ విత్తనాలు కొని, మోసపోతున్నాడు. ఈ క్రమంలో అప్పుల పాలై ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఈ ఏడాది నకిలీ విత్తనాల వల్ల రైతులు మోసపోకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు విత్తన దుకాణాలపై నిఘా పెట్టడంతో పాటు తనిఖీలు చేస్తున్నారు. దుకాణాల్లో విత్తనాలను, బిల్లులను, స్టాక్ రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నకిలీ విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేస్తే దుకాణాలను సీజ్ చేయడంతో పాటు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

రైతన్నలు జాగ్రత్తగా ఉండాలి

రైతులు కొనుగోలు చేసే ముందు విత్తన ప్యాకెట్లను పరిశీలించాలని, నకిలీ, నాణ్యత లేని విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని అధికారులు చెబుతున్నారు. లూజు విత్తనాలను కొనొద్దని హెచ్చరిస్తున్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన దుకాణాల్లోనే విత్తనాలను కొనుగోలు చేయాలని, రశీదును తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తున్నారు. విత్తన ప్యాకెట్లు, బిల్లును పంట చేతికి వచ్చే వరకు భద్రపరుచుకోవాలని తెలుపుతున్నారు. వ్యాపారులు విత్తనాల కొరత సృష్టించి అధిక ధరకు విత్తనాలు విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని చెబుతున్నారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తొమ్మిది కేసులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై తొమ్మిది కేసులు నమోదయ్యాయి. పాలమూరులో రెండు, నారాయణపేటలో ఐదు, గద్వాలలో రెండు కేసులు నమోదయ్యాయి. నిందితులను అదుపులోకి తీసుకుని, అరెస్టు చేశారు. మరోసారి వారు నకిలీ విత్తనాలు విక్రయించకుండా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. రైతులను మోసం చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే పరిస్థితి లేదని హెచ్చరిస్తున్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



జిల్లాలో నకిలీ విత్తనాలు విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నాం. పోలీస్ సిబ్బందితో సమన్వయం చేసుకుని, విత్తన విక్రయ కేంద్రాలలో తనిఖీలు చేస్తున్నాం. నకిలీ విత్తనాల బారినపడి మోసపోకుండా మండల, గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. రైతులు కూడా విత్తనాలు కొనే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే వ్యవసాయ, పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలి.

- చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

1067 లైసెన్స్ విత్తన కేంద్రాలు

ఉమ్మడి జిల్లాలో లైసెన్స్ కలిగిన విత్తన దుకాణాలు 1,067 ఉన్నాయి. వానాకాలం సీజన్ పనులు ప్రారంభం కావడంతో వ్యాపారులు విత్తనాలు, ఎరువులు, మందులను స్టాక్ తెచ్చుకొని పెట్టుకున్నారు. వనపర్తి జిల్లాలో గతంలో రెండు, మూడు సార్లు వ్యాపారులు నాణ్యతలేని విత్తనాలు విక్రయించి, రైతులను మోసం చేసిన ఘటనలు ఉన్నాయి. ప్రధానంగా పత్తి, మిర్చి విత్తనాల్లోనే కల్తీ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. నకిలీలను అరికట్టడానికి వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు మూకుమ్మడిగా దుకాణాలను తనిఖీలు చేస్తున్నారు. ప్రతీ దుకాణంపై నిఘా పెట్టి రోజువారి తనిఖీ వివరాలను నమోదు చేసి, అప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం ఏవో, ఏఈవోలకు ప్రత్యేక ఫార్మాట్‌ను ఇచ్చింది. దీంతో అధికారులు ఏ ఒక్క దుకాణాన్ని వదిలి పెట్టకుండా తనిఖీలు చేస్తున్నారు.

నేటి నుంచి బడిబాట

- 19వ తేదీ వరకు కార్యక్రమాలు
- బడిఈడు, బడి బయటి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడమే లక్ష్యం



నంచర్ల ప్రభుత్వ పాఠశాల

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, 5: బడిఈడు, బడి బయటి పిల్లలందరినీ బడిలో చేర్పించాలన్న ఉద్దేశంతో ప్రతీ సంవత్సరం చేపట్టే బడిబాట కార్యక్రమం గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 19వ తేదీ వరకు చేపట్టాలని పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమం ఈ నెల మూడో తేదీ నుంచి నిర్వహించాలని ముందుగా నిర్ణయించినా.. ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా వేశారు. కోడ్ ముగియడంతో చేపట్టనున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో బడిబాట కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని అన్ని జిల్లాల ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 3,219 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి, తల్లిదండ్రులతో మాట్లాడాలి. బడిఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలా దృష్టి పెట్టాలి.

- ఆరో తేదీన ప్రతీ గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, యువజన సంఘాలతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమావేశం నిర్వహించాలి. బడిబాట గురించి తెలియజేయాలి. బడిఈడు పిల్లలంతా ప్రభుత్వ బడిలో ఉండేలా చూడాలని వారితో ప్రతిజ్ఞ చేయించాలి. గ్రామంలో ర్యాలీ నిర్వహించాలి.
- ఏడో తేదీన ప్రతీ ఇంటికి తిరిగి.. బడిఈడు, బడిబయటి పిల్లల వివరాలను నమోదు చేయాలి.
- ఎనిమిదో తేదీ నుంచి 10వ తేదీ వరకు ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి బడిఈడు, బడిబయటి పిల్లను బడిలో చేర్పించాలి. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి, ఆ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలి. కరప్రతాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులపై అవగాహన కల్పించాలి.
- 11న బడిఈడు పిల్లల కోసం చేపట్టిన కార్యక్రమాలపై గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామసభ నిర్వహించాలి.
- 12వ తేదీ నుంచి 19 వరకు చేపట్టే కార్యక్రమాలపై గ్రామ సభలో చర్చించి, నిర్ణయం తీసుకోవాలి.

ఉపాధ్యాయులంతా పాల్గొనాలి

బడిఈడు, బడి బయటి పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రతీ ఉపాధ్యాయుడు దృష్టి పెట్టాలి. షెడ్యూల్ ప్రకారం బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు బడిబాట కార్యక్రమంలో గ్రామస్థులను, యువకులను భాగస్వాములను చేయాలి. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి, పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించేలా చూడాలి.

- రవీందర్, డీఈవో



కొనసాగుతున్న పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

నారాయణపేట, జూన్ 5 : జిల్లా వ్యాప్తంగా బుధవారం పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు కొనసాగాయి. రెండు కేంద్రాల్లో 25 మంది విద్యార్థులకు గాను నలుగురు (16 శాతం) పరీక్షలకు హాజరు కాగా, 21 మంది విద్యార్థులు గైర్హాజర య్యారు. శ్రీసాయి స్కూల్‌లో ఎనిమిది మంది విద్యార్థులకు ఇద్దరు విద్యార్థులు పరీక్షలు రాయగా, ఆరుగురు గైర్హాజరయ్యారు. 25 శాతం విద్యార్థులు పరీక్షల కు హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో 17 మంది విద్యా ర్థులకు ఇద్దరు పరీక్షలకు హాజరుకాగా, 15 మంది గైర్హాజరయ్యారని డీఈవో అబ్దుల్ ఘనీ, జిల్లా పరీక్షల అధికారి శెట్టి రమేష్ తెలిపారు.

మహిళల రక్షణే షీ టీం లక్ష్యం

నారాయణపేట, జూన్ 5 : మహిళల రక్షణే షీటీం లక్ష్యం అని ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీం యాంటి ఉమెన్ ట్రాఫికంగ్ టీంలు పని చేస్తున్నాయన్నారు. గృహహింసకు గురైన వారు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా షీటీం మే నెలలో అందిన ఐదు ఫిర్యాదుల్లో రెండు పెట్టి కేసులు ఉన్నాయన్నారు. 15 అవగాహన సదస్సులు, 60 హట్‌స్పాట్ కార్యక్రమాలు చేశామ న్నారు. మహిళల రక్షణ కోసం డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు.

రజకుల అభివృద్ధికి పాటుపడాలి

నారాయణపేట టౌన్, జూన్ 5 : రజక వృత్తిదారుల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య అన్నారు. రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ రూపొందించిన క్యాలెండర్‌ను స్థానిక రజక కమిటీ హాల్‌లో కడెంపల్లి వెంకట్రాములు అధ్యక్షతన ఆవిష్కరించి, మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు పది లక్షల మంది రజక వృత్తిపై ఆధారపడి జీవి స్తున్నారన్నారు. రజకులు ఆర్థికంగా, సామాజికరంగా, రాజకీయంగా వెనకబడ్డా రని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రజక వృత్తిదారులకు ప్రత్యేకంగా అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ కడెంపల్లి రఘు, లలితమ్మ, శానప్ప, బాలప్ప, రాజు పాల్గొన్నారు.

నీట్‌లో మెరిసిన విద్యార్థులు

నారాయణపేట రూరల్, జూన్ 5 : మంగళవారం వెలువడిన నీట్ పరీక్షా ఫలితాల్లో నారాయణపేట ప్రాంతం నుంచి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మెరిశారు. మండలంలోని బోయిన్‌పల్లి గ్రామానికి చెందిన ఎం.కల్యాణి 720 మార్కులకు గాను 525 మార్కులు సాధించి ప్రతిభను చాటగా, నారాయణపేట గోపాల్‌పేటకు చెందిన జి.నవ్య 527 మార్కులు సాధించింది.

విజయవంతమైన వైద్య శిబిరం

మక్తల్ రూరల్, జూన్ 5 : మక్తల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవా రం పట్టణంలోని లయన్స్ భవనం వద్ద నిర్వహించిన కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో 110 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 60 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. వీరిని ఆ పరేషన్ నిమిత్తం ఎనుగొండ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. కా ర్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు అంబదాస్‌రావు, ప్రోగ్రామ్ చైర్మన్ అనుగొం డ శ్రీనివాసులు, కార్యదర్శి వాధిరాజ్, వి.నరేందర్, చంద్రకాంత్‌గౌడ్, పృథ్వి రాజ్, శరణప్ప, సాయి, రమణ, కంటి వైద్యులు ప్రమోద్ పాల్గొన్నారు.

'కార్యకర్తలకు అండగా ఉంటాం'

ఊట్కూర్, జూన్ 5 : కష్ట కాలంలో ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బిజ్వార్ గ్రామ బీజేపీ నాయకుడు కొత్త నర్సింహులు మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ ఆర్థిక వివరాలు, ఉపాధి అవకాశాల గురించి అడిగి తెలు సుకున్నారు. అనంతరం కార్యకర్తలతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. బిజ్వార్‌లో నర్సింహులు మృతి పార్టీకి తీరనిలోటు అని ఆయన కుటుంబానికి అందరు అండగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రవి కుమార్‌రెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్‌రెడ్డి, గ్రామ నాయకులు గుడిసె రాజప్ప, అశోక్‌కుమార్, మహేష్‌కుమార్ గౌడ్, పత్తి ఆంజనేయులు, రాఘవేందర్, కె.వెంకట ప్ప, వి.శివకుమార్, రమేష్, అజిత్ సింహారెడ్డి, విజయ్‌కుమార్, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గొర్రె మృతి

కోస్గి రూరల్, జూన్ 5 : విద్యుదాఘాతంతో ఓ గొర్రె మృతి చెందింది. ఈ సంఘటన కోస్గి పట్టణ శివారులోని శాసం రామకృష్ణ పొలంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గొర్రెల కాపరి జోగు మొగులప్ప గొర్రెలను మేపేందుకు వెళ్లగా తెగిపోయిన 11కేవీ విద్యుత్ లైన్ తగిలి గొర్రె మృతి చెంద డంతో.. తక్కిన గొర్రెలు పారిపోయాయి.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మక్తల్ రూరల్, జూన్ 5 : క్రీడలతో మానసిక ఉల్లాసం వస్తుందని ప్రతీ ఒక్కరు తప్ప నిసరిగా క్రీడల్లో రాణించాలని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి అన్నారు. బుధవారం పట్టణంలో ఈనాడు లక్ష కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మే 1 నుంచి జూన్ 5వ తేదీ వరకు నిర్వహించిన సమ్మర్ అథ్లెటిక్ క్రీడా శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి మెడల్స్, సర్టిఫికెట్స్ అందించి మాట్లాడారు. కార్యక్రమంలో రమేష్, కోచ్ జగదీష్, హన్మంతు, భాస్కర్, శివశంకర్ పాల్గొన్నారు.

పేట మునిసిపాలిటీకి గ్రీన్ చాంపియన్ అవార్డు

నారాయణపేట న్యూటన్, జూన్ 5 : నారాయణపేట మునిసిపాలిటీకి గ్రీన్ చాంపియన్ అవార్డు వరించింది. మునిసిపాలిటీ చేపట్టిన పొడి వనరుల సేకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత చేపట్టి సత్ఫలితాలు సాధించ డంతో నారాయణపేట మునిసిపాలిటీకి టీజీపీసీబీ గ్రీన్ చాంపియన్ అవార్డును కమిషనర్ సునిత, ఇంజనీయర్ మహేష్ బధవారం హైదరాబాద్‌లో అందుకున్నారు. ప్రపంచ పర్యావరణ దితోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు అవార్డును అందించారు.

'ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నా గెలుపు బీజేపీనే వరించింది'

నారాయణపేట టౌన్, జూన్ 5 : ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నా గెలుపు బీజే పీనే వరించిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకుడు రతంగ్‌పాండురెడ్డితో కలిసి మాట్లాడారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు పేట నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీ ఇవ్వడం జరిగిందన్నారు. అరుణమ్మ ఓటమికి ముఖ్యమంత్రి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించలేదన్నారు. పార్లమెంట్ పరిధిలో సీఎం పది సార్లు పర్యటించినా ప్రజలు మోదీ నాయకత్వాన్ని బలపర్చి ఆరువేల మెజార్టీతో గెలిపించారన్నారు. జీవో 69, రైల్వేలైన్ నిర్మాణం కోసం అలాగే నారాయణపేట జిల్లా అభివృద్ధికి డీకే అరుణ తనవంతు కృషి చేస్తారన్నారు. జిల్లాకు సైనిక్ స్కూల్ మంజూరు, పరిశ్రమల ఏర్పాటుకై పాటుపడేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రఘువీర్ యాదవ్, రఘురామయ్య గౌడ్, ఫ్లోర్ లీడర్ సత్యరఘు పాల్, సిద్ది వెంకట్రాములు, మిర్చి వెంకటయ్య, లక్ష్మీశ్యాంసుందర్, సాయిబన్న, కృష్ణ, వెంకటయ్య పాల్గొన్నారు.

'బీజేపీ గెలుపు.. పాలమూరు అభివృద్ధికి మలుపు'

దామరగిద్ద, జూన్ 5 : మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీగా అరుణమ్మ గెలుపు, పాలమూరు అభివృద్ధికి మలుపు అని ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సింగారం ఆంజనేయులు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడు తూ పేట నియోజకవర్గంలో డీకే అరుణమ్మకు 22 వేల మెజార్టీ ఇవ్వడం అభినందనీయమన్నారు. కష్టపడి పనిచేసిన పార్టీ శ్రేణులకు తప్పక న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యతులో ఏ ఎన్నికలు వచ్చినా రతంగ్‌పాండురెడ్డితో కలిసి పనిచేస్తామన్నారు. ఓబీసీ మండల నాయకులు యువరాజ్, తిరుపతిగౌడ్, ఆనంద్, పకీరప్ప ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నారాయణపేట టౌన్, జూన్ 5 : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా న్యాయాధికారి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లా కేంద్రంలో స్థానిక కోర్టు నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు పర్యావరణ అవగాహన ర్యాలీ నిర్వహించగా, జిల్లా న్యాయాధికారి మహ్మద్ అబ్దుల్ రఫీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత ఏర్పడితే ఇబ్బందులు ఏర్పడుతాయన్నారు. చెట్లను పరిరక్షిస్తేనే భావితరాలకు మేలు జరుగుతుందన్నారు. సీనియర్ సివిల్ న్యాయాధికారి శ్రీనివాసులు, న్యాయాధికారులు జకియా ఉమర్ సుల్తానా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్‌గౌడ్, రఘువీర్‌యాదవ్, అబ్దుల్ సలీం, నందునామాజీ, సీతారామారావు, నర్సింహులు పాల్గొన్నారు.

● దామరగిద్ద : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటు పడాలని ఏపీవో జయమ్మ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సజనాపూర్‌లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా మండలంలోని ఉడ్మల్‌గిద్ద గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభావతి ఉపాధి కూలీలతో మొక్కలు నాటించారు.

● కృష్ణ : పర్యావరణాన్ని కాపాడుకుందామని హెచ్ఎం శేఖర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఖాన్‌దొడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులచే మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. ఉ పాధ్యాయులు రాఘవేంద్ర, శివరాజ్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

మక్తల్ రూరల్, జూన్ 5 : ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని జడ్పీ సీఈవో జ్యోతి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని జక్లేర్, మాధవాన్‌పల్లి, గుడిగండ్ల గ్రామాల్లో మొక్కలు నాటారు. అదే విధంగా మక్తల్ పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జీహెచ్ఎం అనిల్‌గౌడ్, ఎంఈవో కార్యాలయ ఆవరణలో ఏబీవీపీ నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో మాట్లాడు తూ ప్రతీ ఒక్కరు తమ ఇంటి పరిసరాలు, పొలం గట్ల వద్ద, రహదారి వెంట విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిక్షించాలన్నారు. మొక్కల పెంపకంతోనే మనిషి మనుగడ ఆధారపడి ఉంటుందన్నారు. ఎంపీడీవో గోవిందరావు, పీఆర్ ఏఈ మారుతి, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్య దర్శులు మహేష్, మౌనిక, ఏబీవీపీ నిహాల్, సందీప్, శివ, ఎస్ఎఫ్ఎస్ సురేష్, ఎమ్మార్పీ సిబ్బంది శ్రీనివాస్, అల్తాఫ్ పాల్గొన్నారు.

పేట, మక్తల్ సెగ్మెంట్‌లో బీజేపీ ఆధిక్యం

నారాయణపేట, జూన్ 5 : పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలోని నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల్లో ఓట్లు బీజేపీకే అధికంగా వచ్చాయి. అయితే గతే డాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యాన్ని ఇచ్చి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ప్రస్తుతం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి అధిక ఓట్లు వచ్చాయి. జిల్లా ఆడపడుచు అయిన బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు 77,046 ఓట్లు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి 57,162 ఓట్లు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి 20,766 ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ కంటే బీజేపీకి 19,884 ఓట్ల మెజార్టీ వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం పర్ణికారెడ్డి 84,705 ఓట్లు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ రాజేందర్‌రెడ్డికి 76,755 ఓట్లు, బీజేపీ అభ్యర్థి రతంగ్‌పాండు రెడ్డికి 15,075 ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా చిట్టెం పర్ణికారెడ్డి 7,950 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. పేట సెగ్మెంట్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్ దక్కగ పోగా, పార్లమెంట్ ఎన్నికల్లో అనుహ్యంగా ఓటు బ్యాంకును పెంచుకొని 61,971 ఓట్లు సాధించి డీకే అరుణ గెలుపునకు కలిసొచ్చింది. ఇక కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాస్త 27,543 ఓట్లు కాంగ్రెస్‌కు తగ్గాయి. బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా 55,989 ఓట్లు తగ్గాయి. మక్తల్ సెగ్మెంట్ లో ప్రస్తుతం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి అధిక ఓట్లు వచ్చాయి. బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు 78,994 ఓట్లు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి 69,916 ఓట్లు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్‌రెడ్డికి 17,366 ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ కంటే బీజేపీకి 9,078 ఓట్ల మెజార్టీ వచ్చింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరికి 74,286 ఓట్లు రాగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి 57,292 ఓట్లు, బీజేపీ అభ్యర్థి జలంధర్‌రెడ్డికి 45,229 ఓట్లు వచ్చాయి. ప్రధాన పార్టీల్లో కాం గ్రెస్ ప్రథమ స్థానంలో నిలవగా, ఓటమిని చవి చూసిన బీఆర్ఎస్ రెండో స్థానం, బీజేపీ మూడో స్థానంలో నిలిచింది. బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి 17,525 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో మక్తల్ సెగ్మెంట్‌లో బీజేపీకి 33,765 ఓట్లు పెరిగాయి. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో 4370 ఓట్లు కాంగ్రెస్‌కు తగ్గాయి. బీఆర్ఎస్‌కు అసెంబ్లీ కంటే పార్లమెంట్ ఎన్నికల్లో 39,926 ఓట్లు తగ్గాయి. పేట, మక్తల్ సెగ్మెంట్‌లలో తాజాగా బీజేపీ పుంజుకోవడంతో కమలనాథుల్లో ఉత్సాహం రెట్టింపు అయ్యింది.